నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,3 సెప్టెంబర్ 2024

ముంపు నీటి నివారణపై చర్యలు

- డ్రెయిన్లలో వ్యర్థాలు జేసీబీలతో తొలగింపు
- నగరంలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో ముంపునీరు, అలాగే రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోకుండా చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కాకినాడ నగరంలోని జగన్నాథపురం, మహాలక్ష్మి నగర్‌లోని అవుట్ ఫాల్ డ్రెయిన్లను కమిషనర్ పరిశీలించారు. వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా డ్రెయిన్లను శుభ్రపరచాలని పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇరు శాఖల అధికారులు సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలన్నారు. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న వ్యర్థాలను జేసీబీ వాహనాలతో తొలగించే కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో కొండ వాగులు వద్ద సిబ్బంది కాపలా

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఏజెన్సీ ప్రాంతంలో కొండ వాగులు పొంగుతున్న సందర్భంగా వాగులు వద్ద రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బందిని ఉంచడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ పీవో కార్యాలయం నుండి అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయల సిబ్బందితో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ భారీ వర్షాలకు సంబంధించి సహాయక చర్యలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల భారీ వర్షాలు పడుతున్న కారణంగా ఏజెన్సీ ప్రాంతంలోని కొండ కాలువలు ఎక్కువగా పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజలు కొండ కాలువలు దాటే ప్రాంతాలలో రెవెన్యూ సిబ్బందిని, సచివాలయ సిబ్బందికి డ్యూటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అందరు కలిసికట్టుగా ఏజెన్సీ ప్రాంతంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఏజెన్సీలో సామాజిక పింఛన్లు వర్షాకాలంలోనూ పంపిణీ చేయడం జరిగిందని, ఎవరికైనా ఇంకా పంపిణీ చేయవలసి ఉంటే వెంటనే పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లలో 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసు మధ్య గల వారికి జీవనోపాధులు కల్పించే విధంగా వివిధ రకాల శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఒక ప్రొఫార్మా పంపడం జరిగిందని, అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు ప్రొఫార్మర్లు పూర్తిచేసి సమర్పించాలని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పకృతి వైపరీత్యాలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. భారీ వర్షాలకు కాలువలు ఎక్కువగా పొంగుతున్నాయని, కాలువల ఉధృతి తగ్గేవరకు కాలువలు వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వాగులు పొంగి సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కాలువలు దాటవద్దని ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల వేదిక (గ్రీవెన్స్)కు వచ్చిన సమస్యల దరఖాస్తులు ఎన్ని పరిష్కరించినది ఇంకెన్ని పరిష్కరించవలసి ఉన్నది లిస్టు తయారు చేసే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. 2005 సంవత్సరానికి ముందు నుండి కొండ పోడు వ్యవసాయం తీసుకుంటున్న గిరిజనులకు గ్రామసభ తీర్మానాలతో పూర్తి దర్యాప్తు చేసి సమర్పించాలని అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లను ఆయన ఆదేశించారు. టెలికాన్ కాన్ఫరెన్స్‌లో చెప్పిన విషయాలన్నీ పనులు వేగవంతంగా చేయాలన్నారు. వరద సహాయక చర్యలకు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టి.మార్తమ్మ, అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా మదర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ

- శ్రద్ధ వృద్ధాశ్రమంలో సేవాకార్యక్రమాలు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : సేవే లక్ష్యంగా మదర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ గత 32 ఏళ్ళుగా నిర్విరామంగా పనిచేస్తుందని మదర్ ఇండియా ఇంటర్నేషనల్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ పిల్లి తిరుపతిరావు అన్నారు. సంస్థ సభ్యులు కఠారి కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలలో ముందుండాలని సంస్థ ఫౌండర్ పిల్లి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి అమలకంటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సంస్థ సభ్యుడు, ట్రినిటీ హాస్పిటల్ వైద్యులు డా.కఠారి మహారాజు సహకారంతో కాకినాడ రూరల్ బోట్ కబ్లు ఎదురుగా గల శ్రద్ధ వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ, వస్త్రాలు పంపిణీ, అన్న వితరణ, సేవాకార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా కఠారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని గత పదేళ్లుగా తమ కుమారుడు డా. కఠారి మహారాజు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అయితే సంస్థ ఫౌండర్ పిల్లి తిరుపతిరావు పిలుపు మేరకు ఈ ఏడాది శ్రద్ధ వృద్ధాశ్రమంలో ఈ సేవలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ అమలకంటి ప్రధాన కార్యదర్శి అమలకంటి శ్రీనివాసరావు, తూర్పుగోదావరి జిల్లా వినియోగదారుల రక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గుత్తుల రాంబాబు, న్యాయవాది లొల్ల పద్మి, ప్రముఖ ఇంజనీర్ కఠారి సోమన్న, తురగా సూర్యారావు, డా. గుబ్బల అజయ్ కుమార్, పులగల రాజు, కఠారి నూకరత్నం, కఠారి సుమ, అడగళ్ళ లీలా పార్వతి, రాజేష్, నమఃశివాయ, పేపకాయల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆశ్రమం వ్యవస్థాపకులు అనంతలక్ష్మి దాతలను, మదర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ సేవలను అభినందించారు.

అపర చాణుక్యుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కొవ్వూరు, మేజర్ న్యూస్ : దుష్ట పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సంకల్పంతో తను తగ్గుతూ దుష్ట పాలన అంతమొందించి రాష్ట్ర ప్రజలను గెలిపించిన అపర చాణుక్యుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కొవ్వూరు పట్టణ జనసేన అధ్యక్షులు దేగల రాము ఆధ్వర్యంలో పట్టణంలోని మెరక వీధి వినాయకుని గుడి సమీపంలో శ్రీ సీతారామ పోలి క్లినిక్ ప్రాంగణం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న శ్రీ సీతారామ పోలి క్లినిక్ ఆసుపత్రిని సందర్శించి పట్టణంలో చిన్న పిల్లల వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రిని ఏర్పాటు చేసిన డాక్టర్ ఎల్కే మహాలక్ష్మిని అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సామాజిక బాధ్యత కలిగిన మహోన్నత వ్యక్తి అని, సమాజంలో అందరూ సమానమేనని, ఎంత ఎదిగినప్పటికీ వదుకుతూనే తన వ్యక్తిత్వాన్ని మలుచుకొని తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన మహానీయుడని యువత పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకి నడవాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ ,జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి టీవీ. రామారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, తాళ్లపూడి మండలం జనసేన అధ్యక్షులు గంటా కృష్ణ చాగల్లు మండల జనసేన అధ్యక్షులు ఉప్పులూరు చిరంజీవి, జనసేన నాయకులు పోలిశెట్టి శివ, రేగబండ రమేష్, కొప్పాక విజయ్ కుమార్, ఒరిగేటి కాంతరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు, మడి చర్ల రామచంద్రరావు, చెరుకూరి సాయి కృష్ణంరాజు, తదితర జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కొండపల్లిలో అత్తను హత మార్చిన కోడలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: మండలంలోని కొండపల్లి గ్రామంలో అత్తమ హత మార్చిన కోడలు సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపల్లి గ్రామానికి చెందిన ఈక లక్ష్మి (55) అనే మహిళను ఆమె కోడలు జ్యోతి ఆదివారం రాత్రి కర్రతో కొట్టి చంపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కోడలు జ్యోతికి అత్త లక్ష్మిపదే పదే అక్రమ సంబంధం అంట కడుతుందని గొడవ పడినట్లు, అలానే ఫించన్ సొమ్ములు అత్త లక్ష్మి ఇవ్వటం లేదనే నెపంతో కర్రతో కొట్టి చంపినట్లు తెలిపారన్నారు. మృతురాలు లక్ష్మి అన్న ఫిర్యాదు మేరకు సిఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకయ్య తెలిపారు.

మండలంలో పలు సేవా కార్యక్రమాలలో జన సైనికులు

- హాస్పిటల్‌లో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ

రాజవొమ్మంగి,మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి, పర్యావరణ – అటవీ – సైన్స్ & టెక్నాలజీ శాఖా మంత్రి, జనసేన పార్టీ అధినేత, ప్రకృతి ప్రేమికుడు – పర్యావరణ పరిరక్షకుడు,అందరి జనహృదయనేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పరిష్కరించుకొని మండల జనసేన అధ్యక్షులు బొద్దిరెడ్డి త్రిమూర్తులు ఆధ్వర్యంలో జన సైనికులు, కూటమి నాయకులు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు.. సోమవారం ఉదయం దూసరపాము ఎంపీప పాఠశాల ఆవరణలో పలు రకాలమొక్కలు నాటారు. అనంతరం జన సైనికులు దూసర పాము నుండి రాజవొమ్మంగి వరకుబైక్ ర్యాలీ చేశారు. రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో జనసై నికులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జనసేన ఇన్చార్జ్ కుర్ల రాజశేఖర్ ముఖ్య అతిదిగా పాల్గొన్నఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు, దూసరపాము సర్పంచ్ సిహెచ్ శివ, ఎంపిటిసి సత్యనారాయణ, పల్లా అప్పారావు, లోకేష్, మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, చిల్లా శ్రీనివాస్, జట్టు మధు,జన సైనికులు, కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

ప్రజాసేవకే అంకితమైన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదర్శనీయులు

- జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : స్వప్రయోజనాలకు, స్వలాభం కొరకు కాకుండా ప్రజాప్రయోజనాలకై తన జీవనాన్ని మలుచుకొని యువతకు ఆదర్శంగా నిలిచిన కారణజన్ముడు పవన్ కళ్యాణ్ అని కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు అన్నారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక విజయ విహార్ సెంటర్ వద్ద నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ టీవీ రామారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య, నేతృత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కేకులు కట్ చేసి అందరికీ అందించారు. అనంతరం క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారు . విజయ విహార్ సెంటర్ లో చీపుర్లతో రోడ్డు శుభ్రపరిచారు, ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జి టీవీ రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జీవితం యువతకు ఆదర్శప్రాయం అని ఆయన తగ్గుతూ తన తోటి వారి గెలుపు కోరుకుంటారనిఅన్నారు. సమాజంలో అందరూ బాగుండాలని కోరుకునే మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మహనీయుడని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని అడుగుజాడల్లో తనతో రాజకీయంగా కలిసి నడుస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దినభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ,జొన్నలగడ్డ సుబ్బరాయి చౌదరి, సూర్యదేవర రంజిత్ కుమార్, దాయన రామకృష్ణ, మద్దుల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు, మడిచర్ల రామచంద్రరావు, చెరుకూరి సాయి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి... గంజాయిని పట్టించాలి...!

- రక్తదాన శిభిరంలో ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ గంజాయి రహిత సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) లు పిలిపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, సినీహీరో కె పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో సోమవారం ఉచిత రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. గ్రామ నాయకులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిభిరాన్ని ఎమ్మెల్యే చిన రాజప్ప, జిల్లా అధ్యక్షులు బాబు, బీజేపీ పెద్దాపురం నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకట రమణలు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో గంజాయి విచ్చాలవిడిగా రవాణా జరుగుతూ యువత జీవితాలను ఛిద్రం చేసిందనారు. అయితే పవన్ కళ్యాణ్ పూర్తి మద్దతుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం గంజాయి ని సమూలంగా నివారించేందుకు ముందుకులుతుందన్నారు. దానిలో భాగంగానే ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా దాడులు జరిపి పెద్ద ఎత్తున గంజాయి స్వాదీనం చేసుకుంటున్నట్టు చెప్పారు. పవన కళ్యాణ్ యువతగా ఉన్న మీరు గంజాయి, మద్యం జోలికి పోకుండా ఎక్కడ గంజాయి అందుబాటులో ఉంటుందో తెలిస్తే సమాచారం అందించి సహకరించాలన్నారు.

–రూ. 30 లక్షలతో గ్రామాభివృద్ధి :హుస్సేన్‌పురం గ్రామంలో రూ. 30 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే చిన రాజప్ప అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయం నియోజక వర్గానికి రూ. 20 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో వచ్చిన నిధులు జగన్ పట్టుకుపోగా ప్రస్తుతం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు లు నిధులు తీసుకువచ్చి లోటును పూడుస్తున్నట్టు చెప్పారు. గ్రామంలో రానున్న రోజుల్లో రెండు దేవాలయాల అభివృద్ధి, ఒక ప్రధాన రహదారి నిర్మాణం, ఎస్సీ పేటలో డా. అంభేత్కర్ నూతన విగ్రహం ఏర్పాటు, దానికి షెల్టర్ నిర్మాణం చేపట్టానున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీటినీ ముఖ్యమంత్రి అమలు చేస్తూ వస్తున్నారని, అన్ని పథకాలు మహిళలు పొందుతారని ఆయన అన్నారు.

అనంతరం ముఖ్య అతిథులు కేకు కోసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అలాగే రక్తదాన శిభిరాన్ని వారు ప్రారంభించాగా 50మంది యువత స్వచందంగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తనయులు నిమ్మకాయల రంగనాగ్, తెదేపా మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, చల్లా బుజ్జి, గుమ్మళ్ళ రామకృష్ణ, పాలకుర్తి శ్రీనుబాబు, కోట అప్పారావు, చల్లా వెంకటరమణ, చల్లా కొండ, తలారి శ్రీనివాసు, పలివేల చంద్రశేఖర్, గుడాల గణేష్, బుంగా బాల రాజు, నొక్కు రమణ, తలారి వెంకటేశ్వరరావు, ముప్పిడి వెంకటరమణ, పుప్పాల సాయి కృష్ణ, ఊబా అనిల్, ధూళ్ళ రవి, మేడపాటి విజయకుమార్, సరిపల్లి దుర్గాప్రసాద్,యవర్న అబ్బాయి, యవర్న సత్తిరాజు, కోరుకొండ వినయ్, మండల పరిధిలోని కూటమి నాయకులు, జనసైనికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు దివంగత నేత డా.వైయస్సార్

- వైసీపి ఇన్చార్జ్ తలారి వెంకట్రావు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : విద్యాదాతగా, ప్రాణదాతగా, రైతు బాంధవుడుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. సోమవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని మెరకవీధి, మెయిన్ రోడ్డు నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందాలంటే, విద్య,వైద్యం ఉచితంగా అందించాలని పేద కుటుంబాల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలను అందించడంతోపాటు రైతులకు రుణమాఫీ చేసి ఉచిత విద్యుత్ అందించి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, కొవ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చాగల్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లింపుల దుర్గా మల్లేశ్వరరావు,మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, కంటమణి రమేష్, అంకోలు లిల్లీ వెంకట పద్మ లీల, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభ శెట్టి గంగాధర శ్రీనివాస్, భావన రాజేష్, చిట్టూరి అన్నవరం, గుబతాల సురేష్, ఉప్పులూరి సూరిబాబు, పరిమి సోమరాజు, బోడసింగి తులసి, బోడపాటి హనుమంతరావు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పడిపోయినవి

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ శివారు, లక్ష్మీనరసాపురం గ్రామం, డోర్ నెం.17-80 కాపురస్తులు కర్రి సుబ్బారెడ్డిగారి కుమారుడు కర్రి ఆదిరెడ్డి అను నాకు గల గొల్లలమామిడాడ గ్రామం తాలూకు ఆర్.సి.సి. డాబా ఇంటికి సంబంధించి బిక్కవోలు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన దస్తావేజు నెం. 1) 883/2004 2) 1985/2008 3) 2983/2009 4) 1930/2013 5) 4072/2015 6) 4666/2018కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ మా ఇంటి నుండి జిరాక్స్ షాపునకు, జిరాక్స్ తీయించుటకు వెళ్ళు మార్గంలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ కలిగినటువంటి సంచి ది.20-05-2024 తేదీన పడిపోయింది. కావున ఎవరికైనా దొరికిన యెడల పైన అడ్రస్ నందు తెచ్చి ఇచ్చినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరు ఏవిధమైన లావాదేవీలు జరిపిన అవి మా క్లయింటును బైండోవర్ చేయజాలవు. పడిపోయిన ఒరిజినల్ దస్తావేజుల సంచి దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు ఫోన్ చేయగలరు. 9515311111.

ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ పుట్టినరోజు వేడుకలు

అల్లవరం, మేజర్ న్యూస్ : యెంట్రుకోన గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ మరియు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు వర్రే సూరిబాబు, వంగా దొరయ్య నాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు మరియు మండలం జనసేన పార్టీ ముఖ్య నాయకులు సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లీన్ ఆంధ్రాలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, అందరి సహకారంతో కాకినాడ నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా సుందరంగా తీర్చిదిద్దుతామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన తెలిపారు. సోమవారం కొండయ్యపాలెం శారదమ్మ గుడి సమీపంలోని ముత్తా వారిధి ఫ్లై ఓవర్ వద్ద జనసేన పార్టీ నేతలు నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ కాకినాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేలా కొన్ని చోట్ల ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అందజేసిన పలు మొక్కలను ముత్తా వారధి ఫ్లై ఓవర్ కింది నుంచి ఐటీఐ కళాశాల వెనుక రోడ్డులోని పార్కు వరకు నాటారు. ఈ కార్యక్రమంలో ఏడీహెచ్ శిరిల్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు జిల్లా తరపున అపన్న హస్తం

- పునరావాస సహాయ కార్యక్రమంలో స్వచ్ఛంద పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు
- జిల్లా నుంచి 16 వాహనాలు ద్వారా నిత్యవసర వస్తువుల వితరణ
- కలెక్టరు ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ, వివిధ అసోసియేషన్స్, స్వచ్ఛంధ సంస్థలు ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్స్,పాలు,బ్రెడ్,క్యాండెల్స్,అగ్గిపెట్టెలుతదితరనిత్యావసర వస్తువులను పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్వచ్ఛంధ సంస్థలు, కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. అనంతరం వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఓదార్చే మాటలు కన్నా, ఆదుకునే చేతులు మిన్న అన్న చందాన విజయవాడ ప్రజలకి తమ వంతుగా సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వొచ్చిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపుకు స్పందించి దాతృత్వం తో ముందుకు రావడం అభినందనీయం అన్నారు. అధికారులు, రైస్ మిల్లర్ల, ఐ ఎం ఎ అసోసియేషన్, వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లా తరపున వారి సహకారాన్ని కోరడం జరిగిందన్నారు. ఆమేరకు వారు ఉదాత్తంగా వ్యవహరించి ముందుకు రావడం అభినందీయం అన్నారు. ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలియ చేశారు. జిల్లా యంత్రాంగం,నగర పాలక సంస్థ, రెవెన్యు , పౌర సరఫరాల, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇతర శాఖలు ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు.జిల్లా రెవిన్యూ,ఇతర శాఖలు ఆధ్వర్యంలో 26వేల ఆహారపొట్లాలు,ఉన్న 20 వేల కొవ్వొత్తులు , 20 వేల అగ్గిపెట్టెలు, 50 వేల బ్రెడ్ ప్యాకెట్లు, 25 వేల బిస్కెట్ ప్యాకెట్ లు 2 లక్షల వాటర్ ప్యాకెట్లు, నగరపాలక సంస్థ ఆద్వర్యంలో 50 వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20 వేల ఆహారపు పొట్లాలు, 20 ప్యాకెడ్ ఫుడ్, 20 వేల వాటర్ బాటిల్సు పంపడం జరిగిందన్నారు. తిరుమల విద్యా సంస్థలు తరపున 4 వేల ఫుడ్ ప్యాకెట్లు, 8 వేల వాటర్ బాటిల్స్ , మిల్లర్ల అసోసియేషన్ తరుపున 5 వేల ఆహారాలు ప్యాకెట్లు , ఐ ఎం ఎ ద్వారా 5 వేలు, హోటల్ అసోసియేషన్ తరపున 8 వేలు, ఇస్కాన్ ద్వారా 10 వేల,డీఆర్డిఎ ద్వారా 8వేలు, హర్లిక్స్ ఫ్యాక్టరీ ద్వారా 2500 ఆహార పొట్లాలునీ ప్రత్యేక వాహనాలు ద్వారా పంపడం జరిగిందన్నారు. వివిధ అసోసియేషన్స్ స్వచ్ఛంధ సంస్థలు, ముందుకు వొచ్చి సహాయ సహకారాలు అందజేసేందుకు అంగీకారం వ్యక్తం చేసినందున కలెక్టరు వారికి కృతజ్ఞతలు వ్యక్త పరిచారు.నగరపాలకసంస్థ, జిల్లా పౌర సరఫరాల సంస్థ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వైద్యఆరోగ్య,రెవెన్యూ ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇతర శాఖల అధికారుల సౌజన్యంతో వరద బాధితులసహాయానికి సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద" పాల వాహనానికి" సాయి కృష్ణ థియేటర్ వద్ద "ఫుడ్ ప్యాకెట్లు " పంపే వాహనానికి కలెక్టర్, జెసిలు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓజినరసింహులు, జిల్లా అధికారులు, వివిధ అసోసియేషన్స్ కిమ్స్, ఆశ, క్రిడాయి, హోటల్ అసోసియేషన్, లాబొరేటరీస్, ఐఎంఎ, రోటరీ క్లబ్ , న్యూరో సర్జన్, ప్రవేటు స్కూల్స్ తదితర అసోసియేషన్స్ ప్రతినిధులు బి. కిషోర్ కుమార్, టి.నాగరత్నం, ఎస్. మురళీధర్, సపాధార్ ఆలీ,డాక్టర్ అరుణరామరాజు, డాక్టర్ వైయస్ గురు ప్రసాద్, బి.శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసు ,జిరాంబాబు , పీవీపీ సత్యనారాయణ,డి భారతి,డి మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

నగరగణేశ ఆహ్వానపత్రికల ఆవిష్కరణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 7వ తేదీ నుండి15 వరకు గణపతి ఉత్సవాలు పూర్తి చేసుకుని 16న గణేశ నిమజ్జనం వేడుకలు ప్రారంభం చేసుకోవడం అభినందనీయమని జయప్రదంగా జరుపుకోవాలని జిల్లా డిఆర్వో తిప్పే నాయక్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నగర గణేశ ఉత్సవ సమితి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ కాకినాడ సిటీ వినాయకసాగర్, రూరల్ సూర్యారావుపేట బీచ్, చొల్లంగి కాశీ రేవు ప్రాంతాల్లో నిమజ్జనం ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. గౌరవ సలహాదారులు దువ్వూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉత్సవాలు చేసే ప్రతి కమిటీకి ప్రభుత్వశాఖల అధికారులకు, ఉద్యోగులకు సమితి అభినందన పత్రాలు అందిస్తామని తెలిపారు. జిల్లా కన్వీనర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా దేవాలయం వీధి పైండా కళ్యాణ మండపంలో సమితి విస్తృత స్థాయి సదస్సు మంగళవారం ఉదయం 11గంటలకు ఏర్పాటు చేశామని తెలియజేశారు. రూరల్ కో-కన్వీనర్ రంభాల వేంకటేశ్వరరావు మాట్లాడుతూ రూరల్ సముద్ర తీరంలో 18×36 భారీ డయాస్ యుటర్న్ రోడ్ మార్గం ఏర్పాట్లు చేయిస్తున్న కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. సిటీ కో-కన్వీనర్ సాలగ్రామ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఆర్డీవో ఇట్ల కిషోర్, డిఎస్పి రఘు వీర్ విష్ణు నిమజ్జన ప్రాంగణాల నిర్వహణపై ప్రభుత్వ పరంగా ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నారన్నారు. జగన్నాధపురం పథాధికారి కొక్కిలిగడ్డ గంగరాజు మాట్లాడుతూ చవితి పందిర్లలో ఎటువంటి ఇబ్బందులు వున్నా సమితిని సంప్రదించాలని కోరారు. కర్రి పాపారావు, కవికొండల చలపతి, కృష్ణారావు, సరగడ రాంబాబు పాల్గొన్నారు.

వైభవంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు యు.కొత్తపల్లి మండలం కోనపపేట గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు. ఉదయం నుంచి పలు సేవా కార్యక్రమాలు చేపట్టి, పవన్ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. తొలిత ఉదయం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొణిదెల పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు మరియు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అనే కార్యక్రమం శ్రీకారం చుట్టి మొక్కలు నాటారు. గ్రామంలో అంబరాన్ని అంటే విధంగా పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పల్లేటి బాపన్న దొర ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పవన్ పుట్టినరోజు సందర్భంగా అనంతరం భారీ స్థాయిలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడు పల్లేటి బాపన్న దొర మాట్లాడుతూ ప్రతి ఏడాది పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పవన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, గ్రామ ప్రజలు, మత్స్యకార పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచాయతీరాజ్శాఖ మంత్రి పవన్ కళ్యాణ్కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరం ఏర్పాటు చేసి భోజనాలు పెట్టడం జరిగినది. గ్రామంలో పలుచోట్ల పర్యావరణం పరిరక్షించడానికి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనసేన పార్టీ చిక్కాల సతీష్, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, అడపా శ్రీను, పొట్టుపోతు పోచమ్మ, ఓలేటి పరమేశ్వరరావు, అయుల నాగేశ్వరరావు, జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ల శ్రీను, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

కాకినాడ, మేజర్ న్యూస్ : మన ఊరు - మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో ఇంద్ర పాలెం, మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో, 5000 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ జరుగుతుంది, దీనిలో భాగంగా సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్కి మట్టి విగ్రహం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మేడిశెట్టి రామ్మోహన్, ఉపాధ్యక్షులు గవర పాపయ్య నాయుడు (బాబ్జి), కార్యదర్శి సత్యనారాయణ, సంస్థ సభ్యులు ఎం.గంగాధర్, కె.కోలా బంగారు రాజు,యూత్ సభ్యులు దివాకర్, సూర్యా,రవిబాబు పాల్గొన్నారు.

రక్తదానం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మనిస్తుంది

- మంత్రి కందరు దుర్గేష్

నిడదవోలు, మేజర్న్యూస్ : రక్తదానం చేయటం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మను ఇచ్చినవారవుతామని, రక్తదానం దాతృత్వంతో కూడిన మంచి సేవా కార్యక్రమమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.సోమవారం నిడదవోలు సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి కందుల దుర్గేష్ స్థానిక నాయకులు, వైద్యులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, మరొకరి జీవితంలో వెలుగునిస్తుం దన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆ వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు. ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలుచోట్ల రక్తదాన కార్యక్ర మాలు, దివ్యాంగులకు, పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నమన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం వేలువెన్ను, పెరవలి మండలం కాకరపర్రు ప్రభుత్వ పాఠశాలలో, నిడదవోలు పట్టణం గణేష్ చౌక్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు, దివ్యాంగులకు బట్టల పంపిణీ వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పెరవలి గ్రామం, నిడదవోలు పట్టణంలో మెడికల్ క్యాంపును ప్రారంభిం ప్రారంభించుకున్నామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను మంత్రి దుర్గేష్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"మట్టి విగ్రహాలనే పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం"

- కలెక్టరు పి ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను వినాయక చవితి పండుగ సంధర్భంగా పూజించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరు విడిది కార్యాలయంలో శ్రీ ఖ్ఞిన వేదిక ఆధ్వర్యంలో " మట్టి విగ్రహాలనే పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం " గొడప్రతిని జాయింట్ కలెక్టర్ తదితరులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ ఒక ప్రత్యేకత కలిగి ఉన్న పండుగ అని పేర్కొన్నారు. ప్రకృతిలో మమేకమయ్యే , పర్యావరణ సమతుల్యత కాపాడే సహజ సిద్ధమైన పూలు మొక్కలు, ఆకులతో పూజించే ఆచారం కలిగి ఉన్న పండుగ అన్నారు.. మట్టి గణపతి విగ్రహాలను తీసుకుని వొచ్చి ప్రతీ ఒక్కరూ పూజలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో మనం కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, తదితర మెటీరియల్ తో తయారుచేసే విగ్రహాల వలన పర్యావరణం కాలుష్యం అవుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గా మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే పూజలు చెయ్యాలనీ తెలిపారు. స్వచ్ఛంధ సంస్థలు ఆధ్వర్యంలోమట్టిగణపతి విగ్రహాలను పూజించే సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకొని వెళ్లాల్సిన అవసరం ఎంతయినా ఉందని పేర్కొన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో ఉభయా గోదావరీ జిల్లాల పరిధిలో మట్టి గణపతి విగ్రహాలను పూజించర్ క్రమంలో విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలియ చేశారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, మన వంతుగా పర్యావరణ పరిరక్షణ కోసం మరి కొందరికి స్ఫూర్తి నీ కల్పించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు , శ్రీ ఖ్ఞిన వేదిక స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు కంతేటి వెంకటరాజు, సీహెచ్ రంగశాయిలు పాల్గొన్నారు.

జ్వరం లక్షణాలు కనిపిస్తే వైద్య సిబ్బందిని సంప్రదించండి

- విష జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండండి- కానూరు పిహెచ్సి డాక్టర్ కే.హేమరాజు

పెరవలి, మేజర్న్యూస్ : జ్వరాల పట్ల ప్రజలు అవగాహనకలిగి,అప్రమత్తంగా ఉండాలని జ్వరం లక్షణాలు కనిపిస్తే కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కే హేమరాజు అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలు వాడడం వంటి జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు.పరిశుభ్రమైన వేడి ఆహారాన్నే భుజించి, కాచి చల్లార్చిన నీటిని తాగాలని,ఆహారపదార్థాలకు ఎల్లప్పుడూ మూతలు పెట్టాలని అన్నారు. కళ్లలో నొప్పి,శరీరంపై దద్దుర్లు రావడం,వాంతులు, విరేచనాలు,చిగుళ్లు,ముక్కు నుంచి రక్తస్రావంఅవడం, అకస్మాత్తుగా ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులు, తీవ్ర జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విషజ్వరాలు సంబంధించిన ప్లేట్ లెట్స్ కౌంట్,మలేరియా ,టైఫాయిడ్ మొదలగు అన్ని రకాల వైద్య పరీక్షల సదుపాయాలు ఉన్నాయని తెలియజేసారు. సెప్టెంబర్ 2 వ తేదీ సోమవారం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్న ప్రతీ గ్రామంలోను ఫీవర్ సర్వే నిర్వహించారు. ఫీవర్ సర్వేలో భాగంగా కానూరు అగ్రహారం లో వైద్య సిబ్బంది సర్వే చేయటం జరిగింది. ఈ సర్వేలో జ్వరం ఉన్న రోగులను గుర్తించి కానూరుఅగ్రహారం గ్రామ సచివాలయం వద్ద వైద్య శిభిరం ఏర్పాటు చేసి వైద్యాధికారి డాక్టర్ కె.హేమరాజు రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. హేమ రాజు,సూపర్వయిజర్స్ సత్యేంద్ర కుమార్, ఎంపిహెచ్ఈఓ రాజసులోచన, పీహెచ్ఎన్ కె.వి. నాగేశ్వరరావు, ఎం పి హెచ్ ఎస్ విజయలక్ష్మి, హెచ్ వి ప్రశాంతి, ఏఎన్ఎం లూదియరాణి, ఎమ్మెల్ హెచ్ పి, మరియు హెల్త్ అసిస్టెంట్లు నారాయణ, దుర్గా ప్రసాద్, రాంబాబు ఆశాలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రధాత.. అభివృద్ధి విధాత.. డా.వై.యస్.ఆర్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పాలనకు మానవీయతను జోడించి పరిపాలించిన ఉమ్మడి రాష్ట్రానికి సిఎంగా పనిచేసి, ప్రజల గుండెల్లో తనకంటూ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి డా.వై.యస్.రాజశేఖరరెడ్డి అని మున్సిపల్ ఛైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్లు పేర్కొన్నారు. సోమవారం డా.వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ సెంటర్లో డా.వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.వై.యస్.రాజశేఖరరెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా 5ఏళ్ళ మూడు నెలలే పనిచేసినా, మంచి చేయాలన్నా మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో ఆ కొద్దికాలంలోనే నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, గోకేడ అప్పారావు, విజ్ఞపు రాజశేఖర్, పెంటకోట సత్తిబాబు, కొట్టి పవన్ కిశోర్, తాటికొండ వెంకటలక్ష్మి, గోళ్ళ విజయలక్ష్మి, వైసిపి నాయకులు తాటికొండ పెదకాపు, బొబ్బిలి హరిబాబు, ముమ్మన ప్రకాష్, నీలం పండు, చింతా శ్రీనివాసరావు, బద్ది వీరబాబు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీనికి ముందుగా మున్సిపల్ సెంటర్లో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జనసేన అధినాయకుడు పుట్టినరోజు వేడుకలలో జమాల్ ఖాన్ సందడి

ఎటపాక, మేజర్ న్యూస్ :అల్లూరి సీతారామరాజు ఎటపాక మండలంలోని సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సందడి చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జమాల్ ఖాన్ కేక్ కట్ చేశారు. జనహృదయములో, జనం గుండెల్లో అభిమానం నింపుకున్న పవన్ కళ్యాణ్ అభిమానులు పుట్టినరోజు వేడుకలను రంగా రంగా వైభవంగా ఎటపాకలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహించారు. డీజే పాటలు యువతను ఉర్రూతలూగించాయి. ఒకపక్క గోదావరి వరదలు చుట్టుముట్టుతున్నా కానీ ముంపు మండలాల్లో జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మాత్రం అభిమానులు బైకులపై రోడ్డు షోలు నిర్వహిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. వాడవాడలా జనసేన జెండాలతో కళకళలాడింది. ముఖ్యంగా యువత అధిక సంఖ్యలో పాల్గొనటం విశేషం. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ను ప్రత్యేక ఆహ్వానితులుగా స్వాగతించి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేకును ఆయన చేతుల మీదుగా కట్ చేయించి చిన్నారులకు స్వయంగా తినిపించడం జరిగింది.ఈ తీపి గుర్తులు కలకాలం ఉండాలని, యువత పార్టీకి వెన్నెముకగా అండదండగా ఉండాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యువతను చైతన్యం వైపు తీసుకుపోవాలని, నేటి యువతే రాబోయే కాలానికి వెన్నెముకగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల అధ్యక్షుడు మారాజు గంగాధర్, గ్రామ పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి గొల్లప్రోలు జడ్పీటీసీ వులవ కాయల నాగ లోవరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైసిపి కార్యకర్తలు జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు వైఎస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని లోవరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పుప్పాల బాబులు, ఎంపీటీసీలు పడాల ప్రభాకర్, ఇసరపు రామకృష్ణ, వార్డు సభ్యులు ఓరుగంటి ప్రసాద్, సోమరౌతు సూర్య నారాయణ, దేవర కృష్ణ, చల్లా విష్ణు, చిన్నం నూకరాజు, పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి గంగారావు, సీలంక తాతారావు, నూజివీడు సూర్య, ఓరుగంటి రవి, వులవకాయల ఈశ్వరుడు, ఓరుగంట

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : గ్రామాల్లో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించుకుంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ రాజేశ్వరరావు, సర్పంచ్ గడ్డం సుధా లు అన్నారు. సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆత్రేయపురంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని చెట్లను చూసి జీవితాన్ని మలుచుకోవాలని, ఓ చిన్న విత్తనం నెమ్మదిగా ఎదుగుతూ మహా వృక్షం అవుతుందన్నారు. విత్తనం కాంతి వైపు ప్రగతి వైపే పయనిస్తుందని వృక్ష జాతుల ఎంపిక చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమములో పిఓపిఆర్డి శ్రీనివాస్, ఏపీ విజయభారతి, కార్యదర్శి కృష్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలకు ఆహార పొట్లాలు, మంచినీరు పంపిణీ

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణం శివార జగనన్న కాలనీ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొత్త కాలువ, శుద్ధగడ్డ కొండ కాలువ వరద ఉధృత పెరిగి జగనన్న కాలనీ జలదిగ్బంధనలో చిక్కుకోవడంతో కాలనీ వాసులకు బయట ప్రపంచంతో సంబంధాలు రాకపోకలు నిలచిపోవడంతో స్థానిక జనసేన పార్టీ నాయకుడు గొల్లపల్లి పెద బాబి, అన్నందేవుల పట్టాభి గొల్లప్రోలు జగనన్న కాలనీ ప్రజలకు ఆహార పొట్లాలు, మంచినీరు అందించి కాలనీవాసుల ఆకలి తీరుస్తున్నారు. తమని ఆదుకుంటున్న గొల్లపల్లి పెద్దబాబికి అన్నందేవుల పట్టాభికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నారు.

భక్త జనసందోహంతో ఘనంగా గంగా హారతులు

కాకినాడ,మేజర్న్యూస్:గత పద్నాలుగు సంవత్సరాలుగా ప్రతీ మాసంలో క్రమంతప్పకుండా నిర్వహిస్తున్న గంగాహారతి పూజలు నీలకంఠేశ్వర ఆలయప్రదానార్చకులు నరసింహమూర్తి స్వీయపర్యవేక్షణలో శ్రావణ మాస మాసశివరాత్రి సందర్భంగా స్థానిన సర్పవరం గ్రామంలో వేంచేసివున్న శ్రీ భవానీ సమేత నీలకంఠేశ్వర దేవాలయ ప్రాంగణంలోని నారద గుండము వద్ద 166వ గంగా హారతుల కార్యక్రమం భక్తజనసందోహ నడుమ ఘనంగా నిర్వహించారు. తొలుత పల్లకి సేవచేస్తున్న సమయంలో శివుని కంఠాభరణం అయిన నాగేంద్రుడు స్వయంగా రావడంతోస్వామివారు ఈ సేవలు స్వయంగా స్వీకరించారని భక్తులు భావించి నమస్కరించడంతో ఆప్రాంతం నుండి నారద గుండం వైపుకు వెళ్ళిపోయింది.

ఈ పూజలకు ఎటువంటి ఆటంకం కలుగరాదని శివభగవానుడు భావించి వర్షాన్ని సైతం నిలుపుచేసారని భక్తులు భావించారు. డా.కె.వి.ఎస్.మూర్తి(ఎన్.ఎఫ్.సి.ఎల్.మూర్తి) స్వీయ పర్యవేక్షణలో సుమారు మూడు గంటలపాటు భక్తిభావంతో శివనామ స్మరణతో జరిగింది.గోలుగూరి దుర్గాప్రసాద్ రెడ్డి శ్రీసాగరేశ్వర భక్తబృందం వారిచే నామ సంకీర్తన భజన కార్యక్రమం అనంతరం ప్రదోషకాల పూజ జరిగాయి. అంతర్జాతీయ సంగీత విద్వాంసురాలు పెద్దాడ

సూర్యకుమారి శివనామగీతాలు, విశ్వనాథష్టకం, శ్రీగంగ జి కి ఆరతి, శ్రీశ్రీ శివ తాండవ స్తోత్రం, గంగా స్తోత్రం ఆలపిస్తుండగా గంగాదేవికి హారతులు చేసారు. కీర్తనలు ఆలపిస్తున్నతసేపు భక్తులు అలౌకిక ఆధ్యాత్మక ఆనందాన్ని పొందారనడంలో అతిశయోక్తిలేదు. మధవపపట్నం గ్రామానికి చెందిన శ్రీభవానీ రెడ్డి బృందంచే శంఖనాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.ఎఫ్.సి.ఎల్. ఉద్యోగుల బృంద సభ్యులు మాణిక్యరామం,ఈరంకిమూర్తి,భీమశంకర్లచే గంగాహారతుల సమర్పణ కన్నులపండుగ్గా జరిగింది. కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు మరియు శివ బాల భక్త బృందసభ్యులు పాల్గొన్నారు. జరిగిన ఆధ్యాత్మిక విశేషాల పట్ల ఎన్.ఎఫ్.సి.ఎల్. ప్రజాసంబంధాల విశ్రాంత అధికారి, శ్రీశంకర జోతిష్యాలయ వ్యవస్థాపకులు వారణాసి రవికుమార్ ప్రణామాలను భగవంతునికిసమర్పించుకుంటూ ఆలయంలో జరుగుతున్న సేవలుభగవంతునికి ప్రీతికరమనడానికి నిదర్శనమన్నారు. అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రతి మాసము ఆరుద్ర నక్షత్రపూజ శివునికి, సహస్ర దీపాలంకార సేవ జరుగుతుంది, భక్తులు పాల్గొనవల్సిందిగా కోరారు.డా కె.వి.ఎస్.మూరి మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ఈ గంగాహారతి కార్యక్రమం నిరాటంకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

కాశీ దశాస్వమేధఘాట్లో జరిగేవిధంగా అవే మంత్రాలు మరియు కీర్తనలతో భక్తిశ్రద్ధలతో జరుగుతోందన్నారు. భక్తుల సహకారాలతో మరియు నీలకంఠేశ్వర ఆలయ అర్చకుల భాగస్వామ్యంతో నేటివరకు ఎటువంటి అవాంతరాలు లేకుండా జరుగుతోందన్నారు.నీలకంఠేశ్వర కోలాట భజనమండలి సభ్యుల సహకారంతో రానున్న గంగారతుల సమయంలో వీరి ఆధ్యాత్మికసేవలు వుంటాయని చెప్పారు. ఇన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న వ్యక్తులను సత్కరించుకోవడం ఆనందంగా వుందన్నారు. హారతి అనంతరం భక్తులందరికి తీర్థ ప్రసాదాలను అందచేసారు.

వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా ఆత్రేయపురం పెద్దపేటలో మాజీ డిసిసిబి డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, ఎంపిటిసి సరళ ధనలక్ష్మి ర్యాలీలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పల శ్రీధర్, పులిదిండిలో కనుమూరి శ్రీనివాస్రాజు, వసంత వాడలో సర్పంచ్ గాదిరాజు రామకృష్ణం రాజు, పెనుమచ్చ సురేష్ రాజు, నార్కెడిమిల్లిలో సర్పంచ్ పాల నాగేశ్వరరావు తదితరులు ఆయన చిత్రపటానికి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

తుఫాన్‌లో నష్టపోయిన ఇల్లు, ప్రభుత్వ భవనాలు గుర్తించాలి

– తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరిశ్వరరావు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : తుఫానులో దెబ్బ తిన్న పాత ఇల్లు, ప్రభుత్వ భవనాలు, రోడ్లు బ్రిడ్జ్ లు గుర్తించాలని అధికారులకు తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరిశ్వరరావులు సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విఆర్వోలు, సచివాలయ సిబ్బందికి ఈ మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుఇటీవల కురిసిన కురుస్తున్న భారీ వర్షాలకు వాగు వెంబడి నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దెబ్బతిన్న ఇల్లు, భవనాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

వెల్ల ఇళ్ల స్థలాల కేసు కొట్టివేతపై హర్షం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో లాకులు వద్ద నివాసం ఉంటున్న బలహీనవర్గాలకు చెందిన 22 మంది పట్టాదారులకు సంబంధించిన ఇళ్లను 2012 మార్చి 20న పోలీసులు, రెవిన్యూ యంత్రాంగం కలిసి బలవంతంగా ఖాళీ చేయించడం జరిగింది. ఇళ్లు తొలగింపును అడ్డుకున్న రైతు కూలీ సంఘం నాయకులు, లబ్ధిదారులపై అక్రమంగా కేసు బనాయించడం జరిగింది. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్), పి.డి.ఎస్.యు. నాయకులు యు.గనిరాజు, బి.సిద్దు తోపాటు 19 మందిపై కేసు పెట్టడం జరిగింది. దాదాపు 12 సంవత్సరాలకు (పుష్కర కాలం) పైగా రామచంద్రపురం కోర్టు చుట్టూ తిరగడం జరిగింది. ఈనెల 2వ తేదీన రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అండ్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఈ కేసును కొట్టేయడం జరిగింది. ఈ కేసు కొట్టివేతపై ఏఐకెఎమ్ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసును వాదించిన సీనియర్ లాయర్లు నీలం మధుసూదన్‌రావు, పచ్చిమళ్ల సంపతరావు, సూరంపూడి సత్యనారాయణ, నీలం స్నేహలతలకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ల గ్రామంలోని 22 మంది బలహీనవర్గాల పేదలకు ఇచ్చిన పట్టాలకు సంబంధించిన స్థలములో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్నవారిపై ఆనాడు రెవిన్యూ యంత్రాంగం, పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు. నాడు ఎమ్మెల్యేగా ఉన్న తోట త్రిమూర్తులు, గ్రామ పెత్తందారులు కలిసి పేదలను అక్కడ లేకుండా చేయడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) కడతామని కుట్ర చేశారని అన్నారు.

పిహెచ్‌సి కట్టిన మూడొంతుల స్థలం నేటికీ ఖాళీగానే ఉందని అన్నారు. అంతకుముందు 1989లో పేదల పట్టాలను రద్దు చేయించిన ఘనత మంత్రిగా పనిచేసిన పిల్లి సుభాష్ చంద్రబోస్ దేనని విమర్శించారు. పార్టీలు, నాయకులు మారినా వెల్ల గ్రామంలో ఈ 22 మంది పేద లబ్ధిదారులకు న్యాయం జరగలేదని అన్నారు. వీరికి అండగా రైతు కూలీ సంఘం నిలబడిందనిబాధితులు కోర్టులను సైతం ఆశ్రయించడం జరిగిందని, ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత ఈ స్థలాలుఖాళీ చేయించాలని ఉన్న దుర్మార్గంగా వ్యవహరించారని, గుడిసెలు కూల్చి వేశారని అన్నారు. ప్రజా ఉద్యమాలపై పేదల పోరాటాలపై రెవెన్యూ యంత్రాంగం, పోలీసులు అక్రమంగా కేసులు బనాయించినా అవి నిలబడవనడానికి ఈ కేసు తీర్పే నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయాలు వద్ద జనసేన కార్యకర్తలు పవన్ పిలుపు మేరకు వన సంరక్షణలో బాగంగా మొక్కలు నాటారు.

పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. మెర్లపాలెంలో వంగవీటి మోహన రంగా సెంటర్లో జరిగిన జన్మదిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ మెర్ల రాము, ఎంపీటీసీ మెర్ల వీరబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని జనసేన కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. భారీగా బాణసంచా కాల్పులు జరిపారు. పలు గ్రామాల నుంచి జనసేన కార్యకర్తలు పవన్ అభిమానులు భారీగా చేరుకుని మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో జెనసేన నాయకులు రంకిరెడ్డి వినయ్, అశోక్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మలవరపు నాగరాజు, జెనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ రాజేశ్వరరావు, వ్యవసాయ అధికారి భార్గవ్ మహేష్ లు అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సొసైటీ సీఈఓలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కౌంట్స్ డిజిటలైజేషన్, రాబోయే సీజన్‌కి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం ఆరబోసేందుకు అవసరమైన టార్పాలిన్లు సమకూర్చుకోవడం తదితర అంశాలపై చర్చించి కౌలుదారులకు పంట ఋణాలు ఇవ్వాలని, మండలములో సి.సి.ఎల్.సి. కార్డులు కౌలు రైతులకు అందజేయుట జరిగిందని ఈ కార్డుదారులు అందరికి సొసైటీ ద్వారా పంట ఋణాలు ఇప్పించాలని, అలాగే వ్యక్తిగా ఋణాలు అర్హత లేని సమక్షములో జేఎల్‌జి ఏర్పరచి వాటి ద్వారా కౌలు రైతులకు ఋణాలు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశములో సొసైటీ సి.ఇ.ఓలు,అసిస్టెంట్‌రిజిష్టర్‌సొసైటీలు పాల్గొనారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

– మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

– ఆర్‌సిపిఐ కాకినాడ ప్రథమ మహాసభ కరపత్ర ఆవిష్కరణలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్

కాకినాడ. మేజర్ న్యూస్ : భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) ఆవిర్భవించి 90 వసంతాలు పూర్తి చేసుకున్నవేళ, కాకినాడ జిల్లా ప్రథమ మహాసభలను సెప్టెంబరు 30వ తారీఖున కాకినాడ పార్టీ కార్యాలయంలో జరుపుకోవాలని నిర్ణయించిన సందర్భంగా కాకినాడ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని తక్షణమే గుర్తించి రైతులకు హామీ ఇవ్వాలని తద్వారా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే నూతన మద్యం పాలసీ అమలయితే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు 15 వేల మంది రోడ్డున పడతారని గుర్తు చేస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా కార్యదర్శి శివకోటి రాజు మాట్లాడుతూ ప్రజలకు, కార్మికులకు రైతులకు మరియు పీడిత వర్గాలకు భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ అండగా నిలుస్తుందని, వారి హక్కులకై పోరాడుతుందని, రాజీలేని పోరాటాలు నిర్మించి కార్మిక రాజ్య స్థాపనకు కృషి చేస్తామని తెలియజేస్తూ ఈ సెప్టెంబర్ 30వ తేదీన సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు బి.సూరిబాబు, నల్లబాబు, వి.మంగ, కేవీపీ వరలక్ష్మి, పివి లక్ష్మి, పిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

హసన్ బాద గ్రామంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామంలో గ్రామ జనసేన పార్టీ కార్యకర్తలు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవణ్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ హసన్ బాద గ్రామ జనసైనికులతో కలిసి భారీ బాణాసంచా, మంగళ వాయిద్యాల మధ్య కేక్ కట్టింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం హసన్‌బాద గ్రామ జనసైనికుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సౌత్ ఇండియాలోనే శ్యామ్ ఇనిస్టిట్యూట్ నెంబర్ వన్

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : సౌత్ ఇండియాలోనే శ్యామ్ ఇనిస్టిట్యూట్ నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఎంతోమందిని పోలీస్ ఉద్యోగస్తులుగా తీర్చిదిద్ద దేశ రక్షణకు సెక్యూరిటీగా ఈ సంస్థ నిలవడం శుభ పరిణామం అని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కొనియాడారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీ ఉదయ శ్రీనివాస్ ప్రారంభించారు. వేలాదిమంది శ్యామ్ విద్యార్థుల కోలాహలం మధ్య ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ తంగళ్ళ ఉదయ శ్రీనివాస్ శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత ఫౌండర్ చైర్మన్ గుంటూరి శ్యామ్ ను అభినందించారు. ఒక విద్యార్థిగా ప్రారంభమై లక్షలాది మందికి ఆదర్శంగా శ్యామ్ నిలవడం, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ శ్యామ్ విద్యార్థులదే పైచేయిగా నిలవడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. వేలాది మందిని ఎస్ఐలుగా, కానిస్టేబుల్ గా తీర్చిదిద్దుతున్న ఈ సంస్థకు గ్రౌండ్ సమస్య ఉందని దీనిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి గ్రౌండ్ సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనూ శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని మనసారా కోరుకుంటున్నానని శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్తిబాబు, శ్యామ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శైలజా శ్యామ్, మాజీ కార్పొరేటర్ ప్రకాష్ ఉషారాణి, రోటరీ క్లబ్ సభ్యులు వర్మ, ప్రసాద్, శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఫ్యాకల్టీలు, సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వినాయక సాగర్‌ను పరిశీలించిన ఆర్డీఓ ఇట్ల కిషోర్, డిఎస్పీ రఘువీర్ విష్ణు

కాకినాడ, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 16న జరిగే గణేశ విగ్రహాల నిమజ్జనం నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం జగన్నాధపురం రెండు వంతెనల నడుమ వున్న సిటీ వినాయ క సాగర్ ప్రాంగణాన్ని ఆర్‌డివో ఇట్ల కిషోర్, డిఎస్‌పి రఘువీర్ విష్ణు, కార్పోరేషన్ ఎస్ఇ వెంకట్రావు, ఎస్ఐ నాగేంద్రకుమార్ పరిశీలించారు. మూడు అడుగుల విగ్రహాలు నిమజ్జనం చేసుకునే వెసులుబాటు ఇవ్వాలని పూర్వ కలెక్టర్ మురళీధర్‌రెడ్డి అనుమతులిచ్చారని గణేశ ఉత్సవ సమితి తెలియజేసింది. ప్రశంసాపత్రాలు ఇచ్చేందుకు వేదికగా సిటీ వినాయక సాగర్ నిర్వహణ శాశ్వత ప్రాతిపదికగా వుండాల న్నారు. ఇందుకు కార్పోరేషన్ స్పెషల్ ఆఫీసర్ తీర్మానం ప్రభుత్వ అనుమతులు ఇవ్వాలన్నా రు. ప్రాంగణం యావత్తూ పొదలు తుప్పలతో వున్నందున పరిశుభ్రం చేయించి ఆవరణ ప్రదేశాన్ని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. 26 భారీ ఫ్లడ్ లైట్లు, డయాస్, ఈతగాళ్లు, త్రాగునీరు, అంబులెన్స్ ఏర్పాటు చేయించాలని తెలిపారు. ప్రాంగణంలోకి వాహనాలు వెళ్లేందుకు వచ్చేందుకు మార్గాలు చేయాలని సాధ్యం కాకుంటే వాహనాల ఎంట్రీ లేకుండా లోపలికి తీసుకెళ్లి ఈతగాళ్ళకు అప్పగించి నిమజ్జనం జరిపే నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని కోరారు. సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, జిల్లా కన్వీనర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య, సిటీ కో-కన్వీనర్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, పదాధికారులు కొక్కిలిగడ్డ గంగరాజు, రవిశంకర్ పట్నాయక్, సంగాని సత్యం, గుండ్రోజు భానోజీరావు, బర్రే శ్రీను పాల్గొన్నారు. రమణరాజు మాట్లాడుతూ అయిదేళ్ల క్రిందట 6 కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులు, 2 కోట్ల రూపాయల కార్పోరేషన్ నిధులు వెచ్చించి పోర్టు అనుమతులు లేకుండా నిర్మించిన పార్కు వృధా చెందిందని, 8 కోట్ల రూపాయలు ఉప్పుటేరు పాలయ్యాయని, పార్కు పనులకోసం ఎన్‌టిఆర్ బ్రిడ్జి కోటిపల్లి ఎప్రోచ్ రోడ్డు దిగువ మట్టి తోడేయడం వలన ఎప్రోచ్ కృంగిపోయి 4 కోట్ల రూపాయల మున్సిపల్ నిధులకు మంగళం పాడిందన్నారు. గణేశుని సమ్మెళ్య నిమజ్జన వేడుకకు అవరోధాలు ఆనాటి నుంచి ఏర్పడ్డాయని, పార్కు వినియోగం లేకుండా దుర్వినియోగం చెందుతున్నదన్నారు. అనుమతుల్లేని కట్టడాలు తొలగించకపోవడం వలన గణేశ నిమజ్జనం నిర్వహణ ప్రతి ఏటా ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ దుస్థితిని తొలగించి తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

20 లీటర్ల సారాతో మహిళ అరెస్ట్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో అక్రమంగా సారా ప్యాకెట్లు అమ్ముతున్న షాపుపై పోలీసులు దాడులు నిర్వహించారు.

రామవరం గ్రామంలోని ఒక షాపులో సారా అమ్ముతున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఉదయం సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ ఘటనలో మేడిశెట్టి వెంకటలక్ష్మి అనే మహిళను అదుపులోకి తీసుకుని, ఆమె వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు.

వన్నెపూడిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో సీనియర్ జనసేన పార్టీ నాయకుడు బవిరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు, ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ 53వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భవిరిశెట్టి రాంబాబు చేతుల మీదుగాభారీ కేక్ కట్ చేసి అంబరాన్నంటే విధంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా జన సైనికులు పార్టీ నాయకులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఒకరికి ఒకరు కలిసికట్టుగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మొయిళ్ళ వీర రాఘవ, భవిరిశెట్టి గోపాలకృష్ణ, దొడ్డిపట్ల తిరుపతయ్య, గుడాల వీరస్వామి స్థానిక చెరువు గట్టుపై కొబ్బరి మొక్కలు నాటారు. సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగిల్ విండో విధానంతో వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు

ధవలేశ్వరం, మేజర్ న్యూస్ : రాబోవు వినాయక చవితి పండుగ సందర్భముగా ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రజలకు ధవలేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టీ గణేష్ ఆదేశాలు.

ధవలేశ్వరం నందు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయుచున్నవారుసింగిల్ విండో విధానంతో అనుమతి తీసుకోవలెనని తెలియచేశారు.

అందుకు గాను వెబ్ సైట్‌లో లేదా 7995095800 మొబైల్ నంబర్‌కు వాట్సప్ ద్వారా హాయ్ అని మెసేజ్ పంపిస్తే గూగుల్ లింక్ ద్వారా అవరసరము అయిన సమచారము నింపి రిజిస్టర్ చేసుకోవలెను .ఆన్ లైన్‌లో అప్లై చేసిన తరువాత పోలీస్ వారు సదరు మండపాలను తనికి చేసి పర్మిషన్ ఇవ్వబడును.ధవలేశ్వరం సిఐ 9440796586 నెంబర్‌లలో సంప్రదించి మీ అనుమానాలను నివృతి చేసుకోగలరు.

మండలంలో తుఫాన్ నిమిత్తం మూడు ఫార్మేట్లులో సర్వే చేయాలి

- తహసిల్దార్, ఎంపీడీవో

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో ఇటీవల కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బ తిన్న ఇల్లు ప్రభుత్వ భవనాలు, బ్రిడ్జిలు, కలవర్టులు వేరు వేరుగామూడు ఫార్మేట్ లో పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులకు తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావులు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, విఆర్వోలకు, సచివాలయ సిబ్బందికి ఏ విధంగా సర్వే చేయాలనే దానిపై శిక్షణ ఇచ్చారు.1 మట్టి ఇల్లు లు 2. పాతబడిన ప్రభుత్వభవనాలు, హాస్టల్స్, అంగన్వాడిసెంటర్ లు, ఆశ్రమ పాఠశాలలు 3.ఉపయోగపడే బ్రిడ్జ్ లు, కలవర్ట్ లు,చపఠాలు తదితరవాటి నిమిత్తం సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ అల్లి సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదకర పరిశ్రమలలో తప్పనిసరిగా అలారం, సెన్సార్ వ్యవస్థను అమర్చాలి

కాకినాడ,మేజర్న్యూస్ : ప్రమాదాలను ముందుగానే పసిగట్టి, సిబ్బందిని అప్రమత్తం చేసేలా ప్రమాదకర పరిశ్రమల్లో తప్పనిసరిగా అలారం, సెన్సార్ వ్యవస్థను అమర్చాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పరిశ్రమల ప్రతినిధులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లాలోని పరిశ్రమల భద్రతపై జిల్లా సంక్షోభ నివారణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు తీరు, ప్రమాదకర రసాయనాలు తయారీ, నిల్వల వివరాలు, ప్రమాద సంఘటనలు చోటు చేసుకునే సందర్భాల్లో పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, పరిశ్రమల్లో భద్రతా ఆడిట్, ఇతర వివరాలపై ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక, ఏపీఐఐసీ, కార్మిక, వైద్య ఆరోగ్యం, పోలిస్ తదితర శాఖలతో పాటు జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు భద్రతకు సంబంధించి తీసుకున్న చర్యలను డిప్యూటీ చీఫ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాధాకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్

మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలోఎన్టీఆర్, అనకాపల్లి జిల్లాల పరిశ్రమల్లో చోటుచేసుకున్న ప్రమాద సంఘటనల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జూలై నెల నుంచి ప్రమాదకర పరిశ్రమల్లో వివిధ శాఖల అధికారులతో ఉమ్మడి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా 14 ప్రమాదకర పరిశ్రమ (హజార్డ్స్) లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. చాలా పరిశ్రమల్లో మానవ తప్పిదాలవల్లేప్రమాదాలచోటు చేసుకుంటున్నాయన్నారు.ప్రమాదాలను ముందుగానే పసిగట్టి, సిబ్బందిని అప్రమత్తం చేసేలా ప్రమాదకర పరిశ్రమల్లో అలారం, సెన్సార్ వ్యవస్థను అక్టోబర్ 15 నాటికి అమర్చాలని ఆయన తెలిపారు. ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా తనిఖీలకు సంబంధించిన ఆడిట్ ఇతర వివరాలను సమర్పించాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ. .నిబంధనల ప్రకారం పరిశ్రమలను సురక్షితంగా నడపడంతో పాటు తరుచుగా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలతో పరిశ్రమల యాజమాన్యాలు కమిటీలు ఏర్పాటు చేసి, పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

సమావేశంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎన్.సందీప్, ఏపీఐఐసీ జెడ్ఎం ఏ.రమణారెడ్డి, డీఐసీ ఏడి కృష్ణార్జున రావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ బుల్లి రాణి, ఇన్చార్జి అగ్నిమాపక శాఖ అధికారి ఎస్.సుబ్బారావు, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.రమేష్, డీఎస్పీ రఘువీర్ విష్ణు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఇండియన్ ఆయిల్, రిలయన్స్, ఓఎన్జీసీ, భారత్ పెట్రోలియం, సాయి సంహిత స్టోరేజ్, కోరమండల్ ఇంటర్నేషనల్, రాక్ సిరామిక్, దేవి ఫిషరీష్, ఏఎం గ్రీన్ అమ్మోనియా, మహతి స్టోరేజ్ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో బాధితుల అవస్థలు ఇంతింత కాదయా!!

- శ్వేతపత్రం ప్రకటించాలి - పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ 27వ డివిజన్‌కు చెందిన పిల్లి సూర్యచంద్ర కుమారి ప్రభుత్వ గృహ శాఖలకు కార్పోరేషన్‌కు రూ.4లక్షల 65 వేలు చెల్లించినా ప్రభుత్వ టిడ్కో ప్లాట్ మంజూరు కాకపోవడంతో అధికారుల వద్దకు వెళ్ళడం తప్ప పరిష్కారం చూపడం లేదని కలెక్టరేట్‌కి వచ్చి వాపోయింది. గ్రీవెన్స్ రద్దు కావడంతో తెలియని ఆమె అయోమయంగా వుండడాన్ని గ్రహించిన పౌర సంక్షేమ సంఘం ఆమె సమస్యను జిల్లా డిఆర్‌వో డి. తిప్పే నాయక్ సమక్షానికి తీసుకువెళ్ళింది. యెనిమిరెడి మాలకొండయ్య, రంభాల వేంకటేశ్వరరావు ఆమె ఇబ్బందులను డిఆర్‌వో కి వివరించారు. క్షుణ్ణంగా ఆమె రికార్డులను పరిశీలించిన తిప్పే నాయక్ హౌసింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయాలని, వివరణ ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ కవరింగ్ లెటర్‌తో ఫైల్ బట్వాడా చేసారు. నాలుగురోజుల తరువాత హౌసింగ్ అధికారిని కలుసుకోమని ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ పదేళ్ల కాలంగా ప్లాట్ కోసం ఎదురు చూస్తూ రూ.4లక్షల 65 వేలు జమచేసి అప్పు తెచ్చిన డబ్బుపై వడ్డీలు చెల్లించలేక, ప్లాట్ లభించక తీవ్ర అనారోగ్యానికి గురైన దుస్థితి సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏర్పడటం బాధారమన్నారు. ఇటువంటి ఘటనలు నగరంలో ఎన్ని వున్నాయో విచారణ చేయించి శ్వేతపత్రం ద్వారా తగిన భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎన్ని నెలలు సంవత్సరాలు అయినా గ్రీవెన్స్ చుట్టూ తిరగడం తప్ప పరిష్కారం చూపడం లేదన్నారు. టిడ్కో ప్లాట్ కోసం డబ్బు చెల్లించిన బాధితుల కోసం ప్రత్యేక కార్యాచరణ సమావేశం నిర్వహిస్తామని రమణరాజు తెలిపారు.

దానాలన్నిటిలో అన్నదానం ఎంతో గొప్పది

- తలాటం గంగాధరరావు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఈ సృష్టిలో దానాలన్నిటిలో అన్నదానం ఎంతో గొప్పదని శ్రీ గంగా హెచ్.పి. గ్యాస్ మేనేజింగ్ పార్ట్‌నర్ తలాటం గంగాధరరావు పేర్కొన్నారు. సోమవారం పురపాలక సంఘం వద్ద అన్నా క్యాంటిన్ వద్ద తలాటం గంగాధరరావు తనయుడు తలాటం విశ్వనాథ్, కోడలు గీతా మౌనికల పెళ్ళిరోజు పురస్కరించుకుని అన్నా క్యాంటిన్‌లో భోజనం చేసేవార్కి ఉచితంగా కూపన్లు అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం తనకు ఎంతో మహదానందంగా ఉందని కావున ప్రతీ ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి దాతృత్వం చాటుకోవాలన్నారు.

రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ఉపాధ్యాయురాలు 'అన్నపూర్ణ'కు ప్రతిభా పురస్కారం

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణానికి చెందిన ఉపాధ్యాయురాలు డా.దువ్వూరి అన్నపూర్ణకు ఇండియన్ ఐకాన్ జాతీయ ప్రతిభా పురస్కారం రాష్ట్ర సాంస్కృతిక, టూరిజం, సినిమాటోగ్రఫి శాఖా మంత్రి కందుల దుర్గేష్, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గొరంట్ల బుచ్చియ్యచౌదరి ల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమం రాజమహేంద్రవరంలో ధర్మంచర కమ్యూనిటి హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.దువ్వూరి అన్నపూర్ణను పాఠశాల ప్రదానొపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, గ్రామ నాయకులు, అభినందించినవారిలో ఉన్నారు.

గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం నిర్వహణపై కార్యాచరణ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం డివిజన్ పరిధిలో గల పట్టణాలలో, గ్రామాలలో గణేష్ ఉత్సవాలకు మరియు నిమజ్జనం నిర్వహణ ఏర్పాట్లుకు ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఏర్పాట్లుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక పట్ల డివిజన్ పరిధిలో గల రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, అధికారులతో కలసి సమన్వయ సమావేశం ఆర్డీఓ జె.సీతారామారావు అధ్యక్షలన సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి ఉత్సవాలను శాంతి భద్రతలకు భంగం కలగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుట కొరకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, డివిజన్ పరిధిలో గల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, పోలిస్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురు యువకులు అరెస్ట్

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం మండల పరిధిలో గల కొత్త కాలనీ నందు ప్రభుత్వ స్కూల్ ప్రక్కన పేకాట ఆడుతున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.700 నగదును స్వాధీనపరుచుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలపైన ఎవరికైనా సమాచారం తెలిసి ఉన్న యెడల రావులపాలెం పోలీస్‌వారికి తెలియపరచాలని రావులపాలెం ఇన్స్పెక్టర్ జేమ్స్ రత్న ప్రసాద్ ప్రజలను కోరారు. సమాచారం అందించినవారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

వైయస్సార్‌కు ఘననివాళి

కూనవరం, మేజర్ న్యూస్ : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కూనవరం రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నాడు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాయం రంగమ్మ వైసిపి రాష్ట్ర నాయకులు ఆవుల మరియ దాసు సున్నం అభిరామ్ పునుగుపాటి భరతమూర్తి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అనేక సంక్షేమ పథకాలు అందుకున్నారన్నారు . కూటమి ప్రభుత్వంలో నేటికీ ఒక సంక్షేమ పథకం కూడా ప్రజలు నోచుకోలేదని సూపర్ సిక్స్ హామీలతో గద్దెనెక్కి ప్రజల సంక్షేమాన్ని విస్మసించారని విమర్శించారు. తక్షణమే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కారం పార్వతి కట్టం లక్ష్మి తెల్లం నిరోషా దీకొండ గంగాధర్ అరవ వెంకట రామారావు పునుగుపాటి భరతమూర్తి కొమ్మని మోహన్ రావు నోముల కొండలరావు కొమ్మని సునీత బత్తుల వెంకటేష్ సూరం సాయి పసుపులేటి వీరబాబు మహమ్మద్ రహమతుల్లా మంద ఎంకన్న నోముల సత్యనారాయణ చిలకం లక్ష్మణ్ రావు నందికొండ నరసింహారావు సత్తిపండు తాళ్లూరి లక్ష్మణ్ కొమ్మని వీర్రాజు మేడిది శివరాం మేడిది నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జడ్డంగిలో నీట మునిగిన వరి పొలాలు

- ప్రస్తుత పరిస్థితుల్లో రైతులుతీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించిన ఇంచార్జ్ ఏవో చక్రధర్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను రాజవొమ్మంగిఇన్చార్జ్ ఏ ఓ పి చక్రధర్ సోమవారం పరిశీలించారు. మండలంలో జడ్డంగి గ్రామంలో సుంకర దొరబాబు, మార్నీడు చక్రం, సుంకర సూర్య ప్రకాష్ రావు, కొంగర బాబ్జి దొర, పెద్దాడ సత్తిబాబు, సూరిబాబులకు చెందిన 20 ఎకరాలు ఎం టి యు 13 18, ఎం టి యు 1061 రకాలకు చెందిన వరి పొలాలు పిలక దశలో నీటి మునిగాయి. ఈ సందర్భంగా ఏవో చక్రధర్ రైతులతో మాట్లాడుతూ, ఎం టి యు1318 వరి రకం సుమారు 5-6 రోజులు ముంపుకు తట్టుకుంటుందని అలానే ఎం టి యు-1061 వరి రకం సుమారు 6-7 రోజులు ముంపుకు తట్టుకుంటుందన్నారు.నీట మునిగిన పొలాల నుండి నీరు బయటకి తీసిన వెంటనే 20కిలోల యూరియా, 20కిలోల పొటాష్ ఎరువులు పైపాటుగా వేసుకోవడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుందని,నష్టం చాలా వరకు తగ్గుతుందని ఏవో చక్రధర్ తెలిపారు.అలానే ఈ వాతావరణంలో తెగుళ్ల నివారించడానికి గాను 1 లీటర్ నీటికి 1గ్రాము కార్బెండిజం, 1గ్రాము మాంకోజెబ్ కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకి వివరించారు. ఏ వో వెంటవీఏఏ ప్రవీణ్ కుమార్, గ్రామానికి చెందిన రైతులు ఉన్నారు.

గండి కొత్తగూడెం రహదారిని పరిశీలించిన ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్

కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలం పెద్ద ఆర్కూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గండి కొత్తగూడెం గ్రామం వెళ్లే రోడ్డు మధ్యలో వాగుకి కట్టిన బ్రిడ్జి గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి మరమత్తులకు గురి అయినదని మరియు రేపాక నుండి గండి కొత్తగూడెం వెళ్లే రోడ్డు కంకర రాళ్లు తేలి కనీసం మోటర్ సైకిల్ కూడా వెళ్లే పరిస్థితి లేదని అంబులెన్సుకూడా వచ్చే పరిస్థితి లేదని రోడ్డు బ్రిడ్జిని సమస్యలను చింతూరులో సిపిఎం ప్రజాప్రతినిధులు బృందం పివో దృష్టికి తీసుకువెళ్లగా పిఓ వెంటనే స్పందించి మరమ్మతులకు గురి అయిన బ్రిడ్జిని,రోడ్డును స్వయంగా కొంత దూరం వెళ్లిన తర్వాత పిఓ గారు వెహికల్ వెళ్లక పోతే కిలోమీటర్ వరకు కాలినడకన వచ్చి బ్రిడ్జిని సందర్శించడం జరిగినది. తక్షణమే మరమ్మత్తులు చేయించుటకు నేను కృషి చేస్తానని పిఓ గారు ప్రజాప్రతినిదుల బృందానికి హామీ ఇచ్చినారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఆర్కూర్ సర్పంచ్ నాగమణి ,కూనవరం మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, మండల సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరావు ,ఎంపీటీసీ అమ్మాజీ, చూచిరేవుల గూడెం ఎంపీటీసీ కారం జయసుధ, లింగాపురం సర్పంచ్ సోడి శంకర్, రేగులపాడు సర్పంచ్ బొగ్గ రామారావు, కూటూరు సర్పంచ్ బొగ్గ ఎంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి కుటుంబాన్ని ఆదుకున్న జమాల్ ఖాన్

కూనవరం, మేజర్ న్యూస్ : కరెంటు పనులు చేసుకుంటూ ఇంటింటికి తిరుగుతూ చిన్నపాటి కుటుంబాన్ని నెట్టుకుంటూ రెక్కల కష్టంపై బ్రతుకు బండిని లాగుతున్న ఓ కుటుంబ యజమాని కరెంటు మృత్యు రూపంలో కాటేసి ఆ కుటుంబాన్ని అంధకారంలో కి నెట్టేసింది. కూనవరం మండలం పల్లూరు గ్రామానికి చెందిన ఆవుల వెంకట రామారావు (28) అనే యువకుడు ఆదివారం కరెంటు పనులు చేసేందుకు ఓ ఇంటికి వెళ్లి మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు విద్యుత్ ఖాతానికి లోనై మృతి చెందాడు. మృతునికి భార్య ఒక 11 నెలల పసిపాప ఉన్నారు. పిల్లల ఆలన పలనా చూడకుండానే జీవితంలో ఇంకా ఎన్నో అనుభవించాల్సిన వ్యక్తి తన కుటుంబాన్ని పోషించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన తరుణంలో కరెంటు రూపంలో కాటు వేయడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సోమవారం హుటాహుటిన పల్లూరు గ్రామానికి చేరుకొని ఆవుల వెంకట రామారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కష్టాలకు ఎదుర్కొనేందుకు మనో నిబ్బరం కు మించిన శక్తి లేదని ఆ దైవమే కుటుంబానికి ఒక చక్కటి దారి చూపిస్తుందని విధివ్రాత ఎవరూ మార్చలేరని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత సాయం చేసిన జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చి లేరని తన వంతు సాయంగా జేకే సిటీ ద్వారా ట్రస్ట్ 5000. రూపాయలు నగదును వెంకట రామారావు భార్య వెంకటరమణ కు అందజేశారు. పరామర్శించిన వారిలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి పెద్దలు ఏడవల్లి భాస్కర్ రావు, ఐటీడీపీ మీడియా కోఆర్డినే షేక్ రసూల్, శ్రీమంతుల సతీష్, సీతారాములు, జగని విజయ్, కర్ణాటి శ్రీను, సత్యనారాయణ ,గోపాలం తదితరులు ఉన్నారు.

విజయవాడ వరద బాధితులకు ఆహారమందించిన దాతలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో జిల్లా యంత్రాంగం ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ విరాళాలు సేకరించిన, అందచేసిన దాతలు వివరాలను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలియజేశారు. 21 వాహనాల ద్వారా విజయవాడకు పంపించడం జరిగిందనీ తెలిపారు.కలక్టరేట్ వారి సౌజన్యంతో ఫుడ్ ప్యాకెట్లు 6000, వాటర్ ప్యాకెట్లు 12 వేలురాజమహేంద్రవరం నగర పాలక సంస్థ - బిస్కెట్ ప్యాకెట్లు 25 వేలు , పులిహోర 20 వేల ప్యాకెట్లు , వాటర్ బాటిల్స్ 500 ఎమ్ ఎల్ 22,680 , ఒక లీటరు 14560పశు సంవర్ధక శాఖ 200 ఎమ్ ఎల్ పాల ప్యాకెట్లు 20 వేలు తిరుమల విద్యా సంస్థలు - 4 వేలు పులిహోర ప్యాకెట్లు, 8 వేల వాటర్ ప్యాకెట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 24 వేల పులిహోర ప్యాకెట్లు-జిల్లా గ్రామీణ నీటి సరఫరా సంస్థ - రెండు లక్షల వాటర్ ప్యాకెట్లు ఎస్ ఆర్ కే కాంట్రాక్టర్లు - వెజ్ బిర్యానీ 4 వేల ప్యాకెట్లు, 8 వేల వాటర్ ప్యాకెట్లురైస్ మిల్లర్స్ అసోసియేషన్ వెజ్ బిర్యానీ రెండు వేల ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు 7000 ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం వెజ్ బిర్యానీ 5000 ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు 10000 ఐఎంఏ (మెడికల్) వెజ్ బిర్యానీ 5000 ప్యాకెట్లు , 500 ఎమ్ ఎల్ వాటర్ బాటిల్స్ 5000ఇస్కాన్ - వెజ్ బిర్యానీ 693 ప్యాకెట్లు పెరుగు ?260 ప్యాకెట్లు మిల్క్ 200 ఎం.ఎల్ 10000 ప్యాకెట్లుహార్లిక్స్ ఫ్యాక్టరీ - వెజ్ బిర్యానీ 2500 ప్యాకెట్లు, హొటల్ అసోసియేషన్ - వెజ్ బిర్యానీ 1500 ప్యాకెట్లు

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 52 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.జె.వి.భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ మరిడమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారికి సోమవారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. రామ మోహన్‌రావు పర్యవేక్షణలో వేద పండి తులు ఆధ్వర్యంలో శ్రావణ బహుళ అమావాస్య పోలాల అమావాస్య మరియు అమ్మవారికి విశేషమైనటువంటి జన్మ నక్షత్రం మఖా నక్షత్రం సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యే నానాజీకి మట్టి గణపతి విగ్రహాన్ని అందజేత

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాన్ని మన ఊరు - మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని కలిసి ఆయనకు అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సెల్‌ఫోన్ తిప్పలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సెల్ఫోన్ తిప్పలు తప్పడం లేదు. ఆధార్ తో అనుసంధానం కలిగిన సెల్ఫోన్ తీసుకువస్తేనే ఆసుపత్రిలో వైద్యం అంటూ సిబ్బంది వైద్యులు చెప్పటంతో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సోమవారం అనేకమంది రోగులు సెల్ఫోన్ లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఈ వ్యవహారంపై స్థానిక సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు ఆసుపత్రికి వచ్చి సెల్ఫోన్ విషయమై వైద్యులను ప్రశ్నించారు. సెల్ ఫోన్ లేకుంటే వైద్యం చేయరా అంటూ ప్రశ్నించారు. వైద్యులు వైద్య సిబ్బంది తీరుపై హరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని హరిబాబు డిమాండ్ చేశారు.

నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 21 అర్జీలు స్వీకరణ

– మున్సిపల్ అదనపు కమిషనర్ పిఎం సత్యవేణి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వేగవంతంగా నిర్దేశించిన కాలవ్యవధిలో పరిష్కరించాలని నగరపాలక నగరపాలక సంస్థ మునిసిపల్ అదనపు కమీషనర్ పి.యం సత్యవేణి అన్నారు. సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమీషనర్ తరపున మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి 21 అర్జీలను స్వీకరించా మన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి మాట్లాడుతూ ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పరిష్కారము చెయ్యాలని ఆదేశించడం జరిగిందన్నారు.

ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ పుట్టినరోజు వేడుకలు

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రంపచోడవరం జనసేనపార్టీమండలకమిటీ ఆధ్వర్యం లో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రక్తదాన శిబిరం :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో ఆంధ్రప్రదేశ్ డిప్యుటీ సీయం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా

మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు ఆధ్వర్యంలో రక్త దాన కార్యక్రమం జనసైనికుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆచరిస్తూ యువత ఇచ్చే రక్తదానం వల్ల మరొకరి ప్రాణం నిలపడుతుంది అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో ఎంతోమంది రక్త హీనతతో ప్రాణాలు కోల్పోతున్నారని స్వచ్ఛందంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యకమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నియోజకవర్గం ప్రజలు జేజేలు కొడుతున్నారు. రాష్ట్రం అంతటా పేద, ధనిక, కులం, మత వ్యత్యాసాలు లేకుండా ప్రతి ఒక్కరు కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలుజరుపుకుంటున్నారు. అలానే రంపచోడవరం నియోజకవర్గంలో దేవీపట్నం మండలంలో జనసైనికులు అభిమానులు కూటమి నాయకులు కలిసి మొక్కలు నాటడం, జండా ఆవిష్కరణలు స్వచ్ఛభారత్,జనసేన జెండా ఆవిష్కరణాలు ఇలా పలు కార్యక్రమాలు చేసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగిది. దేవీపట్నం మండలం ఇదనుకూరుపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన చేశారు. రక్త దానం చేసిన జనసైనికులుకారం సుదీర్, కొమరం దొరబాబు, కారం శివయ్య, డొలూరి మనోజ్ కుమార్, తుర్రం సత్తి బాబు, అన్నిక నాగసాయి, కొమరం శ్రీనివాసరావు దొర, తుర్రం రాంకుమార్, కారం గాందీజి దొర,ఈరేటి గణేష్, కొమరం రాఘవేంద్ర, పెండెటీ నరసింహామూర్తి, చోళ్ళ నాగిరెడ్డి, సోముల దుర్గా ప్రసాద్ రెడ్డి, కొవ్వాసి బుచ్చిరాజు దొర, పోసిన రత్నకుమార్, మరకా తరుణ్, తైలం రమేష్ నాయుడు, పరాధ శశి, కారం భాను ప్రసాద్, కురసం రాంప్రసాద్, వేదుల నంద కిషోర్, మనపాటి అంజిబాబు, సారపు రమేష్ దొర, కొమరం నాగన్న దొర పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా దుప్పట్లు, పండ్లు పంపిణీ

పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు గ్రామంలో సెప్టెంబర్ రెండో తేదీ ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా 150 మంది వృద్ధులకు దుప్పట్లు మరియు స్వీట్లు పంపిణీ తదుపరి దేవస్థాన అర్చకులకు పూల మొక్కల పంపిణీ నెంబర్ వన్ నెంబర్ టు స్కూల్ హెడ్మాస్టర్లకు పళ్ళ మొక్కలను పంపిణీ అలాగే విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీతీపర్రు వంతెన నుండి ఆంజనేయ స్వామి గుడి దాకా మెయిన్ రోడ్‌లో గుంతలను ప్రోక్లైన్తో పూడ్చి అలాగే తీపర్రు గ్రామ రోడ్డు ఇరువైపులా షర్టు వేయించి మొక్కలు నాటించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు

పెరవలి, మేజర్ న్యూస్ : నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాకరపర్రు ప్రభుత్వ పాఠశాలలో సెప్టెంబర్ 2 వ తేదీ సోమవారం కాకరపర్రు జన సైనికుల ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర సినిమాటోగ్రఫీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు తెదేపా ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుపల్లి శేషారావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు పారిశుద్ధ్య కార్మికులకు, దివ్యాంగులకు బట్టల పంపిణీ చేశారు తదుపరి పెరవలి గ్రామం లో మెడికల్ క్యాంపు,మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిడదవోలు నియోజక వర్గంలోని నిడదవోలు ఉండ్రాజవరం పెరవలి మండలాల్లో జన సైనికులు ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు కలసి పాల్గొని జనసేన తెదేపా కార్యకర్తలకు ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని కల్పించారు.

రక్తదానంతో ప్రాణదానం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఒకరు రక్తదానం చేయడం వల్ల పదిమంది ప్రాణాలు కాపాడవచ్చునని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పలు గ్రామాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే మిన్న అని, ఒకరు రక్తదానం చేయడం వల్ల పదిమంది ప్రాణాల కాపాడవచ్చునని ఆయన అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో వర్షాలు వరదల వల్ల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని, సేవా కార్యక్రమాలలో మాత్రమే పాల్గొనాలని సూచించినందున సోమవారం కాజులూరు మండలంలో పలు గ్రామాలలో రక్తదాన శిబిరం, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. యువత అంతా కూడా సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం యువత నేర్చుకోవాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా మంజీర గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి అనంతరం రక్తదాన శిబిరం సందర్శించారు. మంజీర గ్రామంలో కంకర రోడ్డు కు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాజులూరు మండలం గొల్లపాలెం సెంటర్ జనసేన పార్టీ జెండాఎగరేసి, మొక్కలు నాటి, వృద్ధులకి పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాజులూరు మండలం ఆర్యవటం, గొల్లపాలెం కాజులూరు, మంజీరా గ్రామంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ మొక్కలు నాటే కార్యక్రమంలో, రక్తదాన శిబిరంలో పాల్గొని, విద్యార్థులకు పుస్తకాలు, వృద్ధులకి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యానం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అన్నా క్యాంటీన్‌లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

– అధిక వర్షాల కారణంగా కేక్ కటింగ్‌తోనే పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట,మేజర్న్యూస్ : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ఈ వారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ముందుగా ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని టిడిపి నాయకులు అభిమానుల సమక్షంలో సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు యువ నాయకత్వానికి నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అధిక వర్షాలతో ప్రజల ఇబ్బంది పడుతున్న కారణంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈరోజు గొప్ప విశిష్టత కలిగిన రోజు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమాని జిల్లా జనసేన కార్యదర్శి బోదిరెడ్డి శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఈవారం అన్నా క్యాంటీన్ నిర్వహించామని అన్నారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు అదేవిధంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని డొక్కా సీతమ్మ అన్నా క్యాంటీన్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, జనసేన నాయకులు బుదిరెడ్డి శ్రీనివాస్, ఉలిసి ఐరాజ్, గవర సుధాకర్, మొగిలి గంగాధర్, సిగులూరి రామదీపు, మండపాక శ్రీరామ్, టిడిపి నాయకులు, బచ్చల సుధీర్, రాయి సాయి, బద్ది సురేష్, నే దురి గణేష్, పలివెల యేసు రాజు, సాంబతుల చంద్రశేఖర్, నాగిరెడ్డి అనిల్, ముక్కాపాలు బాబు, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో వచ్చిన అర్జీలు 144

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో శాఖపరమైన అధికారులు పరిష్కరించాలని కే ఆర్ ఆర్ సి ఎస్ డీ సి ఆర్ కృష్ణ నాయక్ , జిల్లా సహకార సంఘాల అధికారి ఆర్ . శ్రీరాములు నాయుడులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారి తరుపున జిల్లా అధికారులు కే ఆర్ ఆర్ సి ఎస్ డీ సి ఆర్ కృష్ణ నాయక్ , జిల్లా సహకార సంఘాల అధికారిఆర్ . శ్రీరాములు నాయుడు, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ డి. బాల శంకర్ రావు, కలెక్టరేట్ ఏవో పి .. పాపా రావు, తదితరులు అర్జీలు స్వీకరించారు. జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో 144 అర్జీలు ప్రజల నుండి స్వీకరించా మన్నారు. ప్రజా సమస్యల సత్వరం పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈమేరకు అర్జీలు సత్వర పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

–కొన్ని అర్జీలు.. నిడదవోలు మండలం సమిశ్ర గూడెం గ్రామానికి చెందిన బుద్దేటి ఈశ్వర ప్రసాద్ వారి అర్జీల వివరిస్తూ తాను నివాసం ఉంటున్న ఏరియాలో మా పక్కన ఉంటున్న అనసూయమ్మ అక్రమంగా నడక దారిలో ఇల్లు నిర్మించుకోవడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని, కావున ప్రజలందరికీ ఉపయోగపడే నడకదారి ఇప్పించవల సిందిగా వారు అర్జీలు కోరారు. జిల్లాలోని 20, 30 సంవత్సరా ల నుండి రేషన్ డీలర్లు గా అన్ని మండలాల్లో డ్వాక్రా గ్రూపు తరపున కొన్ని షాపులు నిర్వహిస్తున్నాము. గతంలో ఐదు నోటిఫికేషన్ ఇచ్చిన ఎప్పుడు డ్వాక్రా గ్రూప్ తరపున నిలువెస్తున్న షాప్ లో ప్రస్తావని రాలేదు. 20 30 సంవత్సరాల నుండి ఫ్యాషన్ షాపులు పైనే మా కుటుంబాల ఆధారపడి జీవనం సాగిస్తున్నాము. ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చినా ఖాళీగా ఉన్న డీలర్ల షాపులను మాత్రమే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని రేషన్ షాపుల ప్రెసిడెంట్, బి. రాజు, జనరల్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు ట్రెజరర్, జి.పృధ్విరాజ్, ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించారు. రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన వేముల తిరపయ్య, నేను దివ్యాంగు డిని. నాకు 6000 పెన్షన్ మా త్రమే వస్తోంది. నాకు కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని నాకు ఆన్లైన్ అవ్వట్లేదు. కావున నా యందు దయవుంచి 15 వేల రూపాయలు పెన్షన్ మంజూరు అయ్యేవిధంగా చూడాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అధికారులకు సమర్పించుకున్నారు.

కాపవరంలో ఘనంగా జనసేన అధినేత పుట్టినరోజు వేడుకలు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కాపవరం గ్రామంలో సెప్టెంబర్ 2 వ తేదీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపవరం గ్రామంలో ఉదయం శివాలయంలో అభిషేకం,పేదలకు నిత్యావసరాలు పంపిణీ,మొక్కలు నాటిన ,అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నందిప చక్రవర్తి,అరిగెల సత్తిపండు, నల్లకుల నాగేశ్వరరావు, కారుమూరి శేషు, దాసం దొర, దాసం నాగరాజు,అడపా పెద్దబ్బులు, పువ్వల హరికృష్ణ,గ్రామ జనసేన కార్యవర్గం,జనసైనికులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

– రక్తదాన శిబిరం నిర్వహణ,
నిత్యవసర సరుకులను పేదలకు పంచిన ఎమ్మెల్యే
– బర్త్‌డే కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

పి.గన్నవరం,మేజర్న్యూస్ : పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయం వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ఉదయం చిరు పవన్ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన చిరు పవన్ సేవ సమితి వారిని, జనసేన పార్టీ యువతను ఆయన అభినందించారు. అదేవిధంగా రక్తదాన శిబిరంలో పి. గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్ పాల్గొని రక్తదానం చేశారు.

ఆయనను ఎమ్మెల్యే అభినందించారు.సాయంత్రం పి.గన్నవరంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కేక్ కట్ చేశారు. అనంతరం పేద ప్రజలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యవసర సరుకులను, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల అధ్యక్షుడు సాధనాల జేడి, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ లేకపోతే వైద్య సేవలకు నిరాకరిస్తున్నామనే ఆరోపణలు వాస్తవం కాదు

– సి హెచ్ సీ వైద్యాధికారి డా.అమల

సామర్లకోట, మేజర్ న్యూస్ : సెల్ ఫోన్ లేకపోతే వైద్య సేవలకు నిరాకరిస్తున్నామనే ఆరోపణలు వాస్తవం కాదని సి హెచ్ సీ వైద్యాధికారి డా. అమల స్పష్టం చేశారు. అభా ఐడి జెనరేట్ ద్వారా రోగుల ఓపి నమోదు అన్ని ఆసుపత్రిల్లో ఉందని, దాని ప్రకారమే తాము ఈ నమోదు చేస్తున్నట్టు చెప్పారు. అయితే సెల్ ఫోన్ లేనివారికి ఆసుపత్రి ఫోన్ ద్వారా ఈ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని దానికి కొంత సమయం పడుతున్నందువలన ఇబ్బందులున్నాయాన్నారు. అంతేతప్ప సెల్ ఫోన్ లేకపోతే వైద్యం చెయ్యమని చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దాన్నారు. రోగుల ఇబ్బందులపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామని, దానితో రోగులు వేచి ఉండేందుకు ఒక ఏర్పాటుకు ఆయన చర్యలు చేపడుతున్నారని ఆమె చెప్పారు. ప్రస్తుతం కూడా రోగులు కూర్చునేందుకు బల్లలు, ఫ్యాను లు ఏర్పాటు చేసామన్నారు. సోమవారం కావడంతో ఓపి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కొంత సమయం రోగులు వేచి ఉండాల్సి ఉందన్నారు. స్థానిక ఆసుపత్రిలో అవసరమైన మేరకు వైద్యులున్నారని, మెరుగైన వైద్యం ప్రజలకు అందిస్తున్నామని ఆమె చెప్పారు. రక్త పరీక్షల విషయంలో ప్రభుత్వం అందించే పరీక్షలకన్నా ఇతర పరీక్షలకు బయటనుంచి కిట్టులు కొనితెచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఓపి ఆన్లైన్ ఇబ్బంది మినహా ఆసుపత్రి లో ఎలాంటి ఇబ్బందులు లేవని ఈ సందర్భంగా డా. అమల స్పష్టం చేశారు.

కోటలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రజలకు చేరువయ్యే పలు సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అని సామర్లకోట మున్సిపల్ చైర్పర్సన్ లు గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాలు నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు. సామర్లకోట రాగంపేట రోడ్లోగల జగనన్న కాలనీ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వైఎస్ఆర్సిపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వై ఎస్ ఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను వారు ప్రశంశించారు. అలాగే సామర్లకోట, పట్టణాలు, మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతి కారుక్రమాలు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఊబా జాన్ మెజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, గోకిన సునేత్ర దేవి, నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, మన్యం చంద్ర రావు, పాగా సురేష్ కుమార్, పాలికి కుసుమ చంటిబాబు, సేపేని సురేష్, మద్దాల శ్రీను, పుట్టా సూరిబాబు, నియోజక వర్గ పరిధిలోని వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాహృదయ నేత పవన్ కల్యాణ్ - ఎమ్మెల్యే పంతం

– కాకినాడ బీచ్‌లో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు – ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి శ్రీకారం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : ప్రజల మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కొనియాడారు. సోమవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు కాకినాడ సాగర తీరం లో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత ప్రకృతి ప్రేమికుడు – పర్యావరణ పరిరక్షకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పర్యావరణ సంరక్షణలో భాగంగా కాకినాడ బీచ్ నందు నిర్వహించిన ప్లాస్టిక్ చెత్త శుభ్రం చేసే కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల నాయకులు, పారిశుధ్య కార్మికులతో కలిసి బీచ్ నందు ప్లాస్టిక్ వస్తువులను శుభ్రం చేసి బీచ్ సందర్శకులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీ అంగరంగ వైభవంగా పారిశుధ్య కార్మికులు, నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు వీర మహిళలు, కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ కో కన్వీనర్ కటకంశెట్టి బాబీ, ఆంధ్ర కాపు సద్భావన సంఘము అధ్యక్షుడు వాసిరెడ్డి వి.వై. దాస్ మరియు బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు మరియు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.